మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శుక్రవారం | 18 | ఆగస్టు | 2023 | పేజీలు : 8



## నిబంధనల మేరకే మద్యం షాపుల
# దరఖాస్తుల స్వీకరణ

**నేటితో ముగియనున్న మద్యం షాపుల దరఖాస్తుల స్వీకరణ**

**ఈనెల 21న లాటరీ పద్దతి ద్వారా మద్యం షాపుల కేటాయింపు**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి, ఆగష్టు 17(మనం ప్రతినిధి): నిబంధనల మేరకే మద్యం షాపుల దరఖాస్తుల స్వీరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ వద్ద ఏర్పాటు చేసిన మద్యం షాపుల దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. మద్యం షాపుల దరఖాస్తుల స్వీకరణ కోసం ఏర్పాటు చేసిన కౌంటర్లు, దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే అభ్యర్థులకు సహాకారం అందించేందుకు సహాయ కేంద్రం ఏర్పాటు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లాలోని 77మద్యం షాపులలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గౌడ కులస్తులకు 13షాపులు, ఎస్సీలకు 8షాపులు రిజర్వ్ చేయడం జరిగిందని, మిగిలిన షాపులు ఓపెన్ క్యాటగిరిలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 77మద్యం షాపులకు షాపుల వారిగా వచ్చిన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ మద్యం షాపుల దరఖాస్తులను పకడ్బందీగా స్వీకరించాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈనెల 18వరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు ఉందని, షాపుల వారిగా పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు డిస్ప్లే బోర్డులలో ఆప్‌డేట్ చేయాలని, ప్రతి దరఖాస్తు వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 77 మద్యం షాపులకు ఇప్పటి వరకు 539దరఖా స్తులు వచ్చాయని అధికారులు వివరించారు. ఈనెల 21న ఉదయం 11గంటలకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా లాటరీ పద్దతిన మద్యం షాపుల కేటాయింపు దరఖాస్తుదారుల సమక్షంలో ఉంటుందని, మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని తెలిపారు. బందంపల్లిలోని స్వరూప గార్డెన్‌ను సందర్శించి, ఆగష్టు 21న నిర్వహించు మద్యం షాపుల లాటరీ ఏర్పాట్లను పకడ్బందిగా చేయాలని సూచించారు. పభుత్వ మార్గదర్శకాల ప్రకారం మీడియా రికార్డింగ్ ఏర్పాట్లు చేస్తూ పూర్తి పారదర్శకంగా ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి ఎస్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కనీవినీ ఎరుగని రీతిలో
# కరీంనగర్ అభివృద్ధి



**మంత్రి గంగుల కమలాకర్**

**బైపాస్ రోడ్డు, వాకింగ్ ట్రాక్‌లను ప్రారంభించిన మంత్రి**

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 17 (మనం న్యూస్): కరీంనగర్ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని, తనపై నమ్మకంతో మూడుసార్లు గెలిపించిన నగర ప్రజలకు రుణపడి ఉంటానని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. గురువారం గణేష్ నగర్ బైపాస్ రోడ్డు, అంబేద్కర్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్, లైటింగ్ సిస్టంను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కమలాకర్ మాట్లాడుతూ భావితరానికి గొప్ప నగరాన్ని అందించాలనే లక్ష్యంతో నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నామని, అభివృద్ధి ఆహ్లాదం ఆధ్యాత్మికం ఆరోగ్యం అనే నినాదాలతో ముందుకు వెళ్తున్నామన్నారు. సమైక్య రాష్ట్రంలో వెనుకబడిన తెలంగాణలో కెసిఆర్ పాలనలో అద్భుత ప్రగతి కొనసాగుతుందని, ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. కరీంనగర్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. కరీంనగర్ అభివృద్ధికి మరో 132 కోట్లు మంజూరయ్యాయని టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని మిగిలి ఉన్న రోడ్లను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి.గోపి జాయింట్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరి శంకర్, డివిజన్ కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 20 నాటికి గృహలక్ష్మీ దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్**

సుల్తానాబాద్,ఆగష్టు 17 మనం న్యూస్ : ఆగష్టు 20 నాటికి గృహలక్ష్మీ దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అధికారులకు సూచించారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో పర్యటించిన అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ గృహలక్ష్మీ పథకం దరఖాస్తుదారుల ధృవీకరణ ప్రక్రియ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో గృహలక్ష్మీ పథకానికి దాదాపు 197 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారని,ఇప్పటి వరకు 98 దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో ధ్రువీకరణ ప్రక్రియ పూర్తిచేశారని,ప్రభుత్వం నిర్దేశించిన గడువు ఆగస్టు 20 లోగా దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

గృహలక్ష్మీ పథకం కింద ప్రభుత్వం సొంత జాగా ఉన్న పేదలకు ఇండ్ల నిర్మాణానికి 3 లక్షల రూపాయలను అందిస్తుందని,అర్హులైన పేదలకు ఈ పథకం అందే విధంగా పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ఉండాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. గృహలక్ష్మీ మొదటి దశలో ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల ఇండ్ల చొప్పున కేటాయించిందని,మన పెద్దపల్లి జిల్లాలో ఉన్న పెద్దపల్లి,అసెంబ్లీ నియోజకవర్గాలకు 3వేల చొప్పున ఇండ్లు,మంథని నియోజకవర్గానికి 1500 ఇండ్లు ధర్మారం మండలానికి 975 ఇండ్లు మొత్తం జిల్లాకు 8475 ఇల్లు



కేటాయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. గృహలక్ష్మీ పథకం కింద ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సొంత జాగా ఉన్న పేదలకు,ఆహార భద్రత కార్డు ఉన్నవారికి,రూఫ్ తో సొంత ఇండ్లులేని వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సుల్తానాబాద్ తహసీల్దార్ మధుసూధన్‌రెడ్డి,సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆరోగ్యానికి రుతుప్రేమ

## నెలసరిపై అపోహలు తొలగించేందుకే అవగాహన

## ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంల ద్వారా గ్రామాలలో అవగాహన

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి ,ఆగష్టు 17(మనం ప్రతినిధి): మహిళా ఆరోగ్యానికి రుతు ప్రేమ కార్యక్రమం ఎంతోగానో దోహదపడుతుందని, మానవ ప్రక్రియను శాసించే పవిత్రమైన ప్రక్రియ రుతుచక్రం అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఆశా కార్యకర్తలకు రుతుప్రేమపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ఖాన్ మాట్లాడుతూ మానవ ప్రక్రియ ను శాసించే పవిత్రమైన ప్రక్రియ రుతు చక్రమని, దీనిపై అవగాహన కల్పించా ల్సిన అవసరం ఉందని, నెలసరిపై ఉన్న అపోహలు తొలగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. రుతుస్రావంపై అవగాహన కల్పించే దిశగా సిద్దిపేట జిల్లాలో రాష్ట్ర ఆర్థిక వైధ్యారోగ్యశాక మంత్రి ఆధ్వర్యంలో 2021జూన్ నెలలో ప్రారంభించడం జరిగిందని, అనంతరం ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంల ద్వారా ప్రతి గ్రామంలోని మహిళలకు అవగాహన కల్పించామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలకు రుతు ప్రేమ కార్యక్రమంపై శిక్షణ అందిచేందుకు స్టోన్స్ ఆప్ ట్రస్ట్ బెంగళూరు నుంచి ట్రైనర్లు వచ్చారని, దీనిపై సంపూర్ణ అవగాహన కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నెలసరి సమయంలో మహిళలు వినియోగించే సానిటరీ ప్యాడ్లు మహిళలు చెత్తలో, డ్రైనేజీలో పడేస్తారని, అవన్నీ పేరుకపోయి, వ్యర్థాలు భూమిలో కలిసి పోవాలంటే వందల సంవత్సరాలు పడుతుందని, కాల్చడం వలన పర్యావరణానికి మరింత ప్రమాదమవుతుందని, కలెక్టర్ తెలిపారు. ఈసమస్యపై నిపుణుల సలహా తీసుకొని బెంగళూరుకు చెందిన పర్యావరణ వెత్తతోలోతైన ఆధ్యాయనం చేయించి, పునర్వినియోగానికి అనువైన డైపర్లు, న్యాప్కిన్లు తయారు చేయడమే ఇందుకు సరైన పరిష్కారమని, పర్యావరణ వేత్తలు సూచించారని, అలా రుతుప్రేమ కార్యక్రమం ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రుతుస్రావ సంబంధమైన అలవాటులను మార్చుకోవాలని, క్లాత్ ప్యాడ్స్ ఆరోగ్యానికి ఎంతో మంచిదని, దీనివలన మహిళల ఆరోగ్యం, డబ్బు పర్యావరణ పరిరక్షణ సౌకర్యం ఉంటుందని, దీనిపై బెంగళూరు నుంచి వచ్చిన ట్రైనర్లు అందించే శిక్షణను నిశితంగా పరిశీలించి, ముందుగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆపద్దతులు వాడాలని, అనంతరం గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ర్యాష్ ప్రీ,క్యాష్ ఫ్రీ, ఫీల్ ఫ్రీ నినాదంతో మహిళలకు, బాలికలకు రుతుస్రావ సానిటరీ కప్స్ బట్ట డైఫర్లు, ప్యాడ్లు వినియోగంపై బెంగళూరు నుంచి వచ్చిన ట్రైనర్లు అవగాహన కల్పించారు. మహిళలకు సంబంధించిన రుతుస్రావం అంశంపై బహిరంగంగా చర్చించడమే విజయానికి తొలిమె ట్టుగా భావించాలని, పునర్వినియోగ యోగ్యమ య్యే వస్త్ర ప్యాడ్లు, కప్స్ డైపర్లతో ఎన్నో ప్రయోజ నాలు ఉన్నాయని ట్రైనర్లు వివరించారు. ఈకార్యక్ర కమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ప్రమోద్కుమార్, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డా.కృపాబాయి, బెంగళూరు నుంచి వచ్చిన స్టోన్ సూప్ ట్రస్టు ట్రైనర్లు పద్మశ్రీ మహేష్, మాలిని పరిమార్,డిప్యూటి డి.ఈ ఎం ఓ వెంకటేశ్వర్లు, ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు, ప్రోగ్రాం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డ్రాగన్ ఫ్రూట్ తోటలతో బహుళ ప్రయోజనాలు

## జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్



తిమ్మాపూర్, ఆగస్టు 17 (మనం న్యూస్)ః డ్రాగన్ ఫ్రూట్ తోటతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని కరీంనగర్ జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్ అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండ లం గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు ఏర్పాటు చేసిన డ్రాగన్ ఫ్రూట్ తోటను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాగన్ ఫ్రూట్ తోటను ఒక్క సంవత్స రం కష్టపడి సాగు చేస్తే 25 సంవత్సరాల పాటు రైతులకు ఫలాన్ని ఇస్తూ ఆర్థికంగా ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని చెప్పారు. మొదట కాస్త పెట్టు బడి ఎక్కువగా ఉన్నా తర్వాత నిర్వాహణ వ్యయం మాత్రమే ఉంటుందని చెప్పారు. తక్కువ నీటి ఖర్చుతో సాగు చేసే డ్రాగన్ ఫ్రూట్ సాగుకు ప్రతి ఒక్కరూ మొగ్గు చూపాలని సూచించారు. మిగిలిన పంటలతో పోలీస్తే డ్రాగన్ ఫ్రూట్ తెగుళ్ల బారిన తక్కువగా పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. తోటను రైతు పింగిలి క్రిష్ణరెడ్డితో కలసి తిరిగి పరిశీలించారు.మా తండి పొత్సాహంతో తోటను అభివృద్ధి పరిచినట్లు రైతు క్రిష్ణరెడ్డి తెలిపారు. తోటను పరిశీలించి ఆరోగ్యవంతంగా సేద్రీయ పద్ధతిలో పెంచుతున్న రైతును అభినందించారు. వినియోగదారులకు తక్కువ ధరలో మంచి పోషకారం అందుబాటులో ఉంటుందని వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ షాబాన, పద్మపాణి స్వచ్ఛంద సంస్థ జిల్లా కో-ఆర్డినేట ర్ కానిగాంటి మధుకర్ రెడ్డి, మహిళ రైతు పింగిలి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సంపద వనాలను పరిశీలించిన అధికారులు

శంకరపట్నం, ఆగస్టు 17 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలం తాడికల్ లోని సంపద వనాలను రాష్ట్ర హరితహారం ప్రోగ్రాం మేనేజర్, రూరల్ డెవలప్మెంట్ అధికారి బృందం గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సంపద వనాల్లో అన్ని రకాల మొక్కలను క్రమ పద్ధతిలో నాటినందుకు ఏరియా మొత్తాన్ని పరిశుభ్రంగా చేసినందుకు సంబంధిత అధికారులతో పాటు గ్రామ సర్పంచ్ కీసర సుజాత సంపత్ లను అభినందించారు. తాడికల్ సంపద వనాలు అభివృద్ధికి ఆదర్శమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్డిఎస్పి ఎం నరసింహారావు, శ్రీధర్ రావు అడిషనల్ డి ఆర్ డి ఓ సంధ్యారాణి , ఏపీడి కృష్ణ, ఏపీవో శారద, గ్రామ పంచాయతీ కార్యదర్శి కార్యదర్శి సమ్ము రాజేశ్వర్ , ఈజీఎస్ అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## దివ్యాంగునికి వీల్ చైర్‌ను అందించిన పోలీసులు

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 17 (మనం న్యూస్)ః కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగునికి చక్రాల కుర్చీని అందించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో వాంకిడి మండలం సలపలగూడకు చెందిన కుమ్రం బొజ్జిరావు అనే దివ్యాంగునికి వాంకిడి సిఐ శ్రీనివాస్, ఎస్ఐలు సాగర్, తేజస్వినిలు చక్రాల కుర్చీని అందించారు.

# అత్యాచారా..హత్య దోషులను కఠినంగా శిక్షించాలి

## పౌరహక్కుల సంఘం తెలంగాణ

పెద్దపల్లి, ఆగష్టు 17(మనం ప్రతినిధి): మధ్యప్రదేశ్ వలస బాల కార్మికు రాలు అత్యాచారా..హత్యదోషులను కఠినంగా శిక్షించాలని పౌరహక్కుల సం ఘం నేతలు పౌరహక్కుల సంఘం తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎన్ నారాయణరావు, మాదన కుమారస్వామి, పుల్ల సుచరిత, నార వినోద్, బండారి రాజలింగయ్య, బాలసాని రాజయ్య, గుమ్మడి కొమురయ్య, గాండ్ల మల్లేశంలు డిమాండ్ చేశారు.

గురువారం అప్పన్నపేట గ్రామంలోని వలసకూలీలు నివాసముంటున్న ప్రదేశాన్ని వారు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రం బాల్కేడ్ జిల్లా కాజ్రీ గ్రామానికి చెందిన సప్రీత 16 ఏళ్ల మైనర్ బాలిక తన అక్క,బావలతో కలిసి వారి పిల్లలను చూస్తూ భవన నిర్మాణ పనులక వెళ్తుందని తెలిపారు. అక్కడ పని చేసే వ్యక్తి తన ఇంటిలో పని ఉన్నదని 14వ తేది మధ్యాహ్నం సమయంలో తీసుకెళ్లిన వ్యక్తి మరో ముగ్గురితో కలిసి నోట్లో గుడ్డ పెట్టి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని, అనంతరం ఆవ్యక్తులు బాలికను పెద్దపల్లి బస్టాండ్‌లో వదిలిపెట్టి వెళ్లారని, అప్పన్నపేటకు చెందిన వ్యక్తి ఆబాలికను గుర్తించి వారు పనిచేసే ఎస్టేట్ వద్ద ఆమేను దింపాడని, తీవ్ర రక్తస్రావం, వాంతులతో జరిగిన విషయాన్ని బాలిక అక్కబావ, ఇతర కుటుంబసభ్యులకు చెప్పిందని



తెలిపారు. ఈవిషయాన్ని పనికోసం తీసుకొచ్చిన మేస్త్రీ గోపాల్‌కు చెప్పారు. అండగా ఉండవలసిన మేస్త్రీ వారిని ఈవిషయాన్ని ఎక్కడైనా చెబితే అందరిని చంపివేస్తారని భయబ్రాంతులకు గురిచేశారని తెలిపారు. రాత్రంతా తీవ్ర రక్తస్రావం, వాంతులతో అనారోగ్యానికి గురైన బాలికకు ఎలాంటి వైద్యం చేయించకుండా, ఇట్టి ఘటన గురించి పోలీసులకు సమాచారం ఇవ్వకుండా అందరిని చంపుతామని బెదిరించి బోలేరాలో వారిని 15వ తేది ఉదయం మధ్యప్రదేశ్‌కు పంపించారని, ఈక్రమంలో మార్గమధ్యలో తీవ్ర రక్తస్రావంతో బాలిక చనిపోయిందని, ఈవిషయాన్ని ఆమెతల్లి ఫోన్‌ద్వారా ఇక్కడి వారి చెప్పిందని తెలిపారు. ఈఘటనను పౌరహక్కుల సంఘం, విరసం,తెలంగాణ ఫ్రంట్ తీవ్రంగా ఖండించారు. గతంలో పెద్దపల్లి జిల్లా రాఘవాపూర్ ఇటుక బట్టిలలో కూడా సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. భవన నిర్మాణ రంగంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలపై దాడులు, హత్యలు, మహిళలు, మైనర్ బాలికలపై అత్యాచారాలు జిల్లా వ్యాప్తంగా కోకొల్లలు అని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు ఉన్నా పెద్దపల్లి జిల్లాలో అమలు కావడంలేదని అన్నారు. వలస కార్మికులకు అండగా ఉండాల్సిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, కార్మికశాఖ, రెవెన్యూ, పోలీస్‌లు బాధ్యతారాహిత్య విధులకు మూల కారణమని, బీఆర్ఎస్ పార్టీ నాయకుల అధికార దిర్వినియోగం చట్టవ్యతిరేకమైన పనుల వలన దోషులకు రక్షణగా నిలుస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం వలస కార్మికులపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను చిత్తశుద్ధితో ఆపివేయడానికి కృషి చేయాలని సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేశారు. ఈఘటనకు మూలకారకులైన వ్యక్తులను చ ట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.

# మహిళల ఉసురు పోసుకుంటే పుట్టగతులుండవు

## : బిఎస్పీ జిల్లా ఇంచార్జి శంకర్

## - ఒంటి కాలిపై నిలుచుని ఏఎన్ఎంల నిరసన




జగిత్యాల, ప్రతినిధి ఆగస్టు 17 ( మనం న్యూస్ ): కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎం లను రెగ్యులరైజు చేయాలని కోరుతుంటే పెడచెవిన పెడుతోన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, మహిళల ఉసురు పోసుకున్న వారు పుట్టగతులు లేకుండా పోయారన్న విషయం తెలుసుకోవాలని బిఎస్పీ జగిత్యాల జిల్లా ఇంచార్జి చిర్ర శంకర్ వ్యాఖ్యానించారు. జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు గురువారం ఏఎన్ఎంలు రెండవ రోజు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి అనుబంధ రాష్ట్ర ఏఎన్ఎంల సంఘం ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ఆధ్వర్యంలో జిల్లాలోని ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు ఒంటి కాలిపై నిలుచుని నిరసన తెలిపారు. సమ్మె శిబిరాన్ని సందర్శించిన శంకర్ ఎఎన్ఎంలకు సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చెప్పుకుంటున్నట్లుగా ఇది బంగారు తెలంగాణ కాదని, భ్రమల తెలంగాణ మాత్రమే అని ఎద్దేవా చేశారు. వైద్య సిబ్బంది న్యాయమైన సమస్యను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి చేతకాకుంటే రాబోయే రోజుల్లో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో తాము చేసి చూపిస్తామన్నారు. ఏఎన్ఎం లను రెగ్యులరైజు చేసేవరకు వారి వెన్నంటి ఉంటామని చెప్పారు. గాండ్ల మధురిమ మాట్లాడుతూ నోటిఫికేషన్ రద్దు చేసి మా ఉద్యోగలను క్రమబద్దికరించాలన్నారు. గత కొన్ని నెలల క్రితం ఎంపిహెచ్ డబ్ల్యూ మేల్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం తమను ఎందుకు విస్మరించిందని మండిపడ్డారు. కరోనా సమయంలో వృద్ధ తల్లి తండ్రులు, కుటుంబాలను వదిలి, ప్రాణాలను లెక్కచేయకుండా సమాజానికి వైద్య సేవలు అందించామని గుర్తు చేశారు. మహిళలను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు.ఏలాంటి ఆంక్షలు లేకుండా రెగ్యులరైజు చేయాలని అంతవరకు సమ్మె కొనసాగిస్తామని మధురిమ తేల్చి చెప్పారు. అనంతరం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసిన ఏఎన్ఎంలు సమ్మెకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు నీరజ, పద్మ, శిరీష, పి. శిరీష, ఉజ్వల, రజిత, స్వరూప, జమున, ప్రమీల, శారద, మేరీ, ఎలిజబెత్ రాణి,రాజేశ్వరి, కోమల,సరోజ,చిలుకమ్మ,జ్యోతి, బిఎస్పీ నాయకులు ముజహీద్, బొల్లంపల్లి సతీష్ కుమార్ ,తోట మహేందర్, వెంకటేష్, పొనగంటి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్‌కు ఘన నివాళి



చిగురుమామిడి, ఆగస్టు 17 (మనం న్యూస్)ః చిగురుమామిడి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మాల మహానాడు గ్రామ శాఖ అధ్యక్షులు బొలుమల్ల రవీందర్ ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం సదానందం మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి వారి బతుకుతెరువు కోసం కుటుంబాన్ని వదిలి అహర్నిశలు గద్దర్ ప్రజా హితం కోసమే పాటు పడ్డారన్నారు. తెలంగాణ తొలి ఉద్యమంలో ఆలు పెరగని పోరాటం నిర్వహించి ప్రజలను జాగృతం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాట మాటలతో అనేక వేదికలపై ప్రదర్శన ఇచ్చి అప్పటి దృశ్యాలను ప్రజలకు కనులకు కట్టినట్టుగా తన పాట ద్వారా వెల్లడించేవారని గుర్తు చేశారు. గద్దర్ మరణం యావత్ తెలంగాణ తో పాటు దేశానికి తీవ్ర లోటన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నాగేల్లి అంజయ్య, ముఖ్య సలహాదారులు బిఆర్.మౌళి, రాకం కర్ణాకర్, మాసం సదానందం, కొప్పుల భాస్కర్, మాసం సది కుమార్, పాశం శ్రీనివాస్, కోరి జంగం లింగయ్య, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటు బాధితున్ని పరమర్శించిన ఎమ్మెల్యే



గోదావరిఖని,ఆగష్టు 17 (మనం న్యూస్) పొలంలో పనులు చేస్తుండగా పాముకాటుకు గురైన ఎల్కలపల్లి గ్రామానికి చెందిన సురేందర్ గౌడ్ ను గురువారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరమర్శించారు. బాధితుని ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగితెలుసున్నారు. ఎమ్మెల్యేతో పాటు రామగుండం డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లె శ్రీనివాస్ యాదవ్,విజయ్ కుమార్ ఉన్నారు.

## హనుమంతు కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నాయకులు



చిగురుమామిడి, ఆగస్టు 17 (మనం న్యూస్)ః చిగురు మామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నేత సట్ల హనుమంతు మృతి చెందగా, గురువారం సిపిఐ నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగామాజీ జెడ్పిటిసి సభ్యులు అందె స్వామి మాట్లాడుతూ సట్ల హనుమంతు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునేవారని ప్రజలందరి చేత మంచి వాడనే పేరు తెచ్చుకున్నారని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి ,కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మి బోయిన అశోక్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి సిపిఐ మండల సహాయ కార్యదర్శి అందే చిన్నస్వామి రైతు సంఘం మండల కన్వీనర్ కాంతాల శ్రీనివాసరెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సట్ల సమ్మయ్య సిపిఐ మండల నాయకులు కయ్యం తిరుపతి బొమ్మనపల్లి గ్రామ శాఖ కార్యదర్శి అందే సంపత్ సిపిఐ నాయకులు మల్లయ్య తాళ్లపల్లి చంద్రయ్య గౌడ్ చుక్కయ్య బండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చాలని..

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి ధర్నా



ఇల్లంతకుంట, ఆగస్టు 17 (మనం న్యూస్) ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ ఇచ్చిన హామీలను వెంటనే నెర వేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులు,నిరుద్యోగులు, ప్రజలు, మహిళలతో పాటు వివిధ సామాజిక వర్గ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చ లేకుండా మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. రైతు రుణమాఫీ, దళితులకు మూడెకరాలు, దళిత బంధు, బిసి బంధు, ఉచిత ఎరువులు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, నీళ్లు, నియామకాలు,నిధులాంటి హామీలను స్వార్ధరాజకీయాల కోసం వాడుకుంటూ అరచేతిలో స్వర్గం చూపించడం తప్ప అమలు చేయడంలేదని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ బూటకపు కార్యక్రమాలతో ప్రజలను గందరగోళంలో పడవేస్తూ ఉంది ఈ ప్రభుత్వమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతిల అభివృద్ధి కార్యక్రమాలన్నీ కూడా మోడీ ప్రభుత్వం అందిస్తున్న నిధుల ద్వారానే జరుగుతుందని కెసిఆర్ ప్రభుత్వం చేసింది అంతా డొల్లేనని తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కి అత్యధిక నిధులు తీసుకువచ్చిన ఘనత బండి సంజయ్ కుమార్ అని అన్నారు. మానకొండూరు నియోజకవర్గం లో ఎంతమంది పేద దళితులకు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారో రసమయి బాలకిషన్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుంది అని బీజేపీ మొదటి గెలుపు మానకొండూరు నియోజకవర్గం నుండే మొదలు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలోబీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లారం ప్రసన్న, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జెల శ్రీనివాస్,ఓబీసీ జిల్లా కోశాధికారి చెప్యాల గంగాధర్, దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి మామిడి హరిష్,సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం, దోనపాటి సంపత్,పట్టణ అధ్యక్షుడు గంగం అనిల్,మండల అధికార ప్రతి నిది పుణ్ణి రాజు,భూమల్ల ప్రశాంత్,బీజేవైఎం మండల అధ్యక్షులు పుణ్ణి సంపత్,మహిళ మోర్చ ప్రధాన కార్యదర్శి కొలనూర్ ముత్తక్క,దళిత మోర్చ మండల ఉపాధ్యక్షులు కట్కూరి తిరుపతి, దళిత మండల ప్రధాన కార్యదర్శి మామిడి శేఖర్, బూత్ అధ్యక్షులు కుడుముల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర మీడియా కార్యదర్శిగా సంజీవరావు



మానకొండూరు, ఆగస్టు 17 (మనం న్యూస్)ఃజాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర మీడియా కార్యదర్శిగా కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గట్టు దుద్దేనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఆకుల సంజీవరావును నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య ప్రకటించారు. ఈ మేరకు సంజీవరావుకు గురువారం నియామకపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీరాముల రమేష్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాసం సుధాకర్ తదితరులు పాల్గొని ఆకుల సంజీవరావును అభినందించారు.

# బిఆర్ఎస్‌ను గద్దె దించి, కాంగ్రెస్‌ను గెలిపించాలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్



వేములవాడ టౌన్, ఆగస్ట్ 17 (మనం న్యూస్): ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో గద్దె దించి, సురక్షిత పాలన, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన అందించే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్, పోచమ్మ వాడకట్ట పరిధిలోని 8, 9, 22, 28 వార్డుల్లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం, అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాబోయే ఎన్నికల అనంతరం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 2,500 రూపాయలకు వడ్లు కొనుగోలు చేస్తామని తెలిపారు. నాలుగు వేల రూపాయల ఆసరా పెన్షన్‌తో పాటు యువతకు నిరుద్యోగ భృతి కింద నాలుగు వేల రూపాయలు, యువతులకు ఎలక్ట్రానికల్ స్కూటర్‌లు అందించనున్నట్లు తెలిపారు. వేములవాడ రాజన్న అలయానికి ప్రతి ఏటా 100 కోట్లు కేటాయిస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ హామీని నిలబెట్టుకోలేదని శ్రీనివాస్ విమర్శించారు. అభివృద్ధి జాడలేని బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చిలకా రమేష్, కూరగాయల కొమరయ్య, కనికరపు రాకేష్, దూలం భూమేష్ గౌడ్, షేక్ రియాజ్, వనపర్తి శంకర్, మ్రరిపల్లి రాజు, గంగిశెట్టి మహేష్, ఎడ్ల శ్రీనివాస్, జనగామ మహేష్, చింతల తాడెం లింగయ్య తాటికొండ విశ్వనాథం, పబ్బ మల్లేశం, తోగరి రాజు, తోటల హరి, వస్తాది కృష్ణా గౌడ్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా బిజెపి ధర్నా



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 17 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరి కారణంగా బడుగు, బలహీన వర్గాలకు కొత్త రేషన్ కార్డులు ఇప్పటివరకు దక్కలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి ఇవ్వలేదని నిలదీశారు. ధరణిలో లోపాలు సరి చేయకపోవడం, కొత్త పింఛన్లు ఇవ్వకపోవడం, స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షలు, దళిత బంధు పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం, బీసీ బంధు కొన్ని కులాలకే లక్ష ఇస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను కెసిఆర్ ప్రభుత్వం తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఆడపు రవీందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి శిరస్వాల్ కైలాస్, ఎనిగంటి నరేష్, కొండ నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఆదిపెల్లి శ్రీనివాస్, మోర శ్రీహరి, జిల్లా కార్యదర్శి గజభింకర్ చందు, జిల్లా కార్యవర్గ సభ్యులు గుడ్ల విష్ణు, పోతు శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర విష్ణు, ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి తుమ్మ విజయ్, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుంకరి బాలకిషన్, పట్టణ అధికార ప్రతినిధి కోడం శ్రీనివాస్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు, కోడం ఆనంద్, బాబు, ఎలిగేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

### సింగరేణి ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి



మందమర్రి, ఆగస్టు 17 (మనం న్యూస్): సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితో అధిగమించాలని సింగరేణి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. సింగరేణి ఆపరేషన్స్ డైరెక్టర్ శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కెకెఓసి శాంతిఖని, కాసిపేట 1 ఏ టన్నెల్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల గురించి చర్చించారు. రైల్వే సైడింగ్ పనుల పురోగతి గురించి చర్చించి అధికారులకు తగు సూచనలు సలహాలిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జి.ఎం రాజేశ్వర్ రెడ్డి, ఆర్కే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, కేకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, శాంతి ఖని ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయ్ కుమార్, సివిల్ డిజిఎం శ్రీనివాసులు, ఏజిఎం ఈఅండ్ఎం నాగరాజు, ఐఈడి డీజీఎం రాజన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కౌలు రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముకుంద రెడ్డి



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 17 (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కౌలు రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గీట్ల ముకుందరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం హుజురాబాద్ జోన్ కమిటీ సమావేశం స్థానిక కార్యాలయంలో గుండేటి వాసుదేవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గీట్ల ముకుంద రెడ్డితో పాటు హుజురాబాద్ జోన్ కమిటీ కార్యదర్శి వెల్మరెడ్డి రాజిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముకుందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులు సుమారు 22 లక్షల మంది ఉండగా, కేవలం ఐదు వేల మందికి మాత్రమే గుర్తిపు కార్డులు మంజూరు చేశారని పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు నాలుగు వందల మందికి మాత్రమే గుర్తింపు కార్డులు లభించగా, వారంతా 2015 లో బ్యాంకుల నుండి పంట రుణాలు తీసుకున్నట్లు వివరించారు. కౌలు రైతుల పట్ల కెసిఆర్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని ఆయన విమర్శించారు. పంట పెట్టుబడి పథకంతో పాటు రైతుబంధును కౌలు రైతులకు ఇవ్వడం లేద ని, రైతు బీమా వర్తింపజేయడం లేదన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు పంట నష్టం జరిగినా కౌలుదారులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించకపోవడంతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలు, వడగండ్ల వానల సందర్భంగా జరిగిన పంటల నష్టానికి కౌలు రైతులకు పరిహారం అందిస్తామని సిఎం ప్రకటించినా ఇప్పటి వరకు అతీగతీ లేకుండా పోయిందన్నారు. కౌలు రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, కౌలు రైతులందరికీ పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హుజురాబాద్ జోన్ కమిటీ సభ్యులు కె దుర్గాప్రసాద్, కదిరే రమేష్, పిట్టల తిరుపతి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మదర్లాల్ డింగ్ర వర్ధంతి

మందమర్రి, ఆగస్టు 17 (మనం న్యూస్): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు మదర్లాల్ డింగ్ర వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం మాజీ యుద్ధ వీరుడు రాజేష్ కుమార్ పీవ్‌హాల్, రాణి పీవ్‌హాల్ దంపతుల ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం రాజేష్ పివ్ హాల్ మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రానికి చెందిన మదర్లాల్ డింగ్ర ఉన్నత కుటుంబానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ దేశ స్వాతంత్ర్యం కోసం వీరోచిత పాత్ర పోషించారన్నారు. స్వాతంత్ర్య పోరాటం సందర్భంగా ఒక బ్రిటీష్ అధికారిని హతమార్చడం వల్ల అతి చిన్న వయసులోని ఉరి తీయబడ్డారని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో ఎంతో మంది మహానుభావులు తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా మనకు స్వతంత్రం సిద్ధించడానికి ముఖ్య కారకులు అయ్యారని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావులను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ రావు, శ్రీనివాస్, సుధాకర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంవిఐ సిరాజ్‌కు ఘన సన్మానం



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 17 (మనం న్యూస్): ఉత్తమ ఉద్యోగిగా అవార్డునందుకున్న హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎండి.సిరాజ్ ఉర్ రహమాన్‌ను గురువారం స్థానిక ఎంవిఐ కార్యాలయంలో లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సలీం, ఉపాధ్యక్షులు జానీ, ప్రధాన కార్యదర్శి ఖాజా, సహాయ కార్యదర్శి తిరుపతి, కోశాధికారి జనార్ధన్ రెడ్డి, సలహాదారులు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



మెట్ పల్లి, ఆగస్టు 17 (మనం న్యూస్): పట్టణంలో నిర్వహిస్తోన్న పారిశుధ్య పనులను గురువారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై ఏర్పడిన గుంతల్లో మొరంతో పూడ్చి వేసినట్లు తెలిపారు. రోడ్లపై చెత్తను పారిశుధ్య కార్మికులు ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించాలని సూచించాడు. తడి, పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## 317 జీవో బాధిత ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు బదిలీ చేయిస్తాం



జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్ 17( మనం న్యూస్): 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు తీసుకువచ్చే బాధ్యత తమదేనని పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాల్ల అమర్ నాథ్ రెడ్డి, బోయినిపల్లి ఆనంద్ రావు స్పష్టం చేశారు. పిఆర్టీయు టిఎస్ సభ్యత్వ నమోదులో భాగంగా గురువారం వెల్గటూర్ మండలంలోని కప్పారావుపేట, వెల్గటూర్, గుల్లకోట, కొండాపూర్, ఎండపెల్లి, జగదేవ్ పేట గ్రామాల్లోని పాఠశాలల్లో సభ్యత్వాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను 2024 మార్చి తర్వాత రిటైర్డయిన ఉపాధ్యాయుల ఖాళీల్లో, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల ఖాళీల్లో భర్తీ చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు వెల్గటూర్ మండల అధ్యక్షులు చింతపండు నర్సింగమ్, ప్రధాన కార్యదర్శి నిమ్మ రవి, మండల కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఎవిఎన్.రాజు, దహగం గణేష్, చీటి భూపతి రావు, శ్రీనివాస్ రెడ్డి, రాజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్‌కు ఘనంగా వీడ్కోలు



కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 17 (మనం న్యూస్)ః జిల్లా లో డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్‌గా పని చేసి ఇటీవల వరంగల్ జిల్లాకు బదిలీ అయిన పవన్ కుమార్‌కు జిల్లా పోలీసులు ఘనంగా వీడ్కోలు పలికారు. గురువారం పోలీస్‌హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ కె.సురేష్ కుమార్ పవన్ కుమార్‌ను ఘనంగా సన్మానించి, ఆయన సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పనిలో నైపుణ్యత, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, పవన్‌కుమార్ డిసిఆర్బిలో ఉత్తమ సేవలు అందించారన్నారు. జూన్ నెలలో జరిగిన సిఎం పర్యటన సందర్భంగా బందోబస్తు ప్రణాళికలో ప్రముఖ పాత్ర వహించారని గుర్తు చేశారు. ఉద్యోగంతో పాటు కుటుంబానికి సమయం కేటాయించడం ముఖ్యమని, ఉద్యోగం ఎక్కడ చేసినా క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా చేయడం ప్రధానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అచ్చేశ్వర రావు, ఆసిఫాబాద్ డీఎస్పీ శ్రీనివాస్, కాగజ్ నగర్ డిఎస్పీ కరుణాకర్, సిఐలు, ఆర్.ఐ లు, ఎస్ఐ లు, డి.సి.ఆర్.బి సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివిధ వృత్తి శిక్షణ కోర్సులు నేర్పించుటకు (శిక్షకులు) మహిళల నుండి దరఖాస్తుల స్వీకరణ

రామగిరి,ఆగస్టు 17 మనం న్యూస్ ః 2013-24 సంవత్సరానికి గాను సింగరేణి సేవా సమితి ఆర్జీ-3 మరియు ఏపిఏ ఆధ్వర్యంలో నిర్వహించు వృత్తి శిక్షణ కోర్సులైన టైలరింగ్,మగ్గం వర్క్స్,బ్యూటీషియన్,ఫ్యాషన్ డిజైనింగ్,కంప్యూటర్(డిటిపి),క్లాత్/జూట్,బంజారా బ్యాగ్స్ తయారీ మొదలగు కోర్సులు నేర్పించుటకు ఆసక్తి గల సింగరే ణి ఉద్యోగుల కుటుంబ మహిళలు,పరిసర ప్రభావిత గ్రామాల మహిళల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆర్జీ-3 జిఎం ఎన్.సుధాకరరావు,ఏపిఏ జిఎం కే.వెంకటేశ్వర్లు ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. దరఖాస్తులతో పాటు విద్యార్థత సర్టిఫికెట్స్,సంబంధిత అనుభవ ధృవీకరణ పత్రాలు,ఆధార్ కార్డ్ జిరాక్స్,2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేసి జీఎం కార్యాలయంలోని ఏరియా పర్సనల్ విభాగము నందు తేది 30.08.23 న సాయంత్రము 5 గంటల లోపు అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకై ఏరియా పర్సనల్ విభాగము నందు సంప్రదించాలని తెలియజేశారు.

# తహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా

గోదావరిఖని, ఆగస్టు 17 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఎజెండాలో ప్రవేశ పెట్టిన హామీలు నెరవేర్చడంలో కెసిఆర్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని పేర్కొంటూ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పిడుగు కష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు రావుల రాజేందర్, రాష్ట్ర నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్‌లు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల ఎజండాలో ప్రవేశ పెట్టిన హామీలు నెరవేర్చడంలో తీవ్ర వైఫల్యం చెందిందన్నారు. ఇప్పటి వరకు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించలేదని, నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించలేదని, కేజీ టూ పీజీ ఉచిత విద్య సదుపాయం అందించలేదని, నిరుపేదలకు వైద్య సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసిఆర్ నిరంకుశ పాలనని అంతమొందించి, బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలని, రాబోయే ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో బిజెపి పార్టీ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుబాసి లలిత మల్లేష్,మాతంగి రేణుక,గాండ్ల స్వరూప,సంపంగి శ్రీనివాస్, మిట్టపల్లి సతీష్, డేవిడ్, వీరన్న,సాగి కిషన్ రావ్, కోదాటి ప్రవీణ్, ఎయిర్టెల్ సునీల్,సురేందర్



పటేల్,శ్రీను,గాండ్ల ధర్మపురి,ఎతిరాజ్ సురేష్,దాసరి కిషోర్,మామిడి వీరేశం, మంద శ్రీనివాస్, వాసు,సునీల్, రాజ్ కుమార్, బుంగ మహేష్, నూనె శ్రీకాంత్ నిఖిల్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల రక్షణ, పోలీస్ బాధ్యత

### నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం సీఐ గడి కొప్పుల సతీష్

ముత్తారం,ఆగస్టు 17 మనం న్యూస్ ః ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామంలో గురువారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మంథని సీఐ సతీష్,ముత్తారం ఎస్ఐ మధుసూధన్‌రావు,మంథని ఎస్ఐ రాణి,రామగిరి ఎస్ఐ రవి ప్రసాద్ 25 మంది పోలీసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలతో మాట్లాడడం జరిగింది. సరైన పత్రాలు లేనటువంటి 35 బైకులు 01 టిఎటిఎ ఎసిఈను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంథని సిఐ సతీష్ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత అని,గ్రామాల్లో కొత్త వ్యక్తులు,నేరస్తులు,షెల్టర్ తీసుకొని ఉంటే పోలీస్‌లకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని,యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు,మోసగాళ్ల ఫోన్ కాల్స్,మెసెజ్,వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైనింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమారాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని,భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ తనిఖీలలో ముత్తారం ఎస్ఐ మధుసూధన్‌రావు,మంథని ఎస్ ఐ రాణి,రామగిరి ఎస్ఐ రవి ప్రసాద్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్త్యాల రాజమౌళి చూపు సజీవం

### రిటైర్డ్ ఉపాధ్యాయులు మరణంలోనూ మరో ఇద్దరికి వెలుగులు

### నేత్రాలను దానం చేసిన కుటుంబం... సదాశయ ఫౌండేషన్ నేత్రాల సేకరణ



రామగిరి,ఆగస్టు 17 మనం న్యూస్ ః నాన్న మరణించినా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు ప్రసాదించారు. తండ్రిని కోల్పోయిన దుఖంలో కూడా.. కుటుంబ సభ్యులు సమాజ హితం కోసం సదాశయ ఫౌండేషన్ కు నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా కల్వచర్ల గ్రామంలో నివసించే ముస్త్యాల రాజమౌళి(99) రిటైర్డ్ టీచర్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా తండ్రి ని కోల్పోయిన దుఖంలో కూడా సమాజ హితం కోసం ఆయన నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు రాగా సదాశయ ఫౌండేషన్ సలహాదారులు నూక రమేష్,చందు,సమ్మయ్య ఆధ్వర్యంలో ఆరిఫ్ చే నేత్రాలను సేకరించి వాసన్ ఐ బ్యాంకు కు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కు నివాళులర్పించారు. భార్య ప్రమీలమ్మ కుమారులు రాజేంద్ర ప్రసాద్- వరలక్ష్మి రమేష్- మృణాలిని,సురేష్- మంజుల కుటుంబ సభ్యులకి,కల్వచర్ల సర్పంచ్ పద్మ,మాజీ ఎంపిటిసి వెంకటరమణరెడ్డి,ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రవణ్ కుమార్,లింగమూర్తి,సలహాదారు సాన రామకృష్ణరెడ్డి,జిల్లా అధ్యక్షుడు భీస్మాచారి, ఉపాధ్యక్షుడు రాజమౌళి,వాసు,లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం అధ్యక్ష కార్యదర్శులు తనిపర్తి విజయలక్ష్మి,బంక కళావతి,మనిషా,అగర్వాల్,బెణిగోపాల్ త్రివేదిలు అభినందనలు తెలిపారు.

## ఏపిఏ ఏరియాలో పర్యటించిన జిఎం యు జీ మైన్స్



రామగిరి,ఆగస్టు 17 మనం న్యూస్ ః సింగరేణి సంస్థలో నూతనంగా జనరల్ మేనేజర్ భూగర్భ గనులు(యుజిమైన్స్) గా పదవి బాధ్యతలను స్వీకరించిన వై.రఘురామ్‌రెడ్డి గురువారం ఏపిఏ ఏరియాలో మొదటిసారి పర్యటించారు. వారిని జిఎం కార్యాలయయు నందు జరిగిన కార్యక్రమంలో జిఎం ఏపిఏ కే.వెంకటేశ్వర్లు లతో పాటు ఇతర అధికారులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిఎం ఏపిఏ కే.వెంకటేశ్వర్లు తోపాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి,ఏఎల్‌పీ గనిలో నడుస్తున్న పనులు,నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి తీసుకోవాలని చర్యలు,యంత్రాల వినియోగం,వాటి పనితీరు మొదలగు అంశాలపై చర్చించారు. ఏఎల్‌పీ గని లోపలికి వెళ్ళి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నిర్దేంచిన లక్ష్యాలను సాధించుకోవడానికి తగిన చర్యలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జి ఎం డి బైద్య,ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వరరావు,ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురవాం,డిజిఎం ఈ అండ్ ఎం చక్రవరి,పర్చజ్ పిడి సుధాకర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ సంక్షేమానికి పెద్దపీట



రామగిరి,ఆగస్టు 17 మనం న్యూస్ : సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎస్ఓటు ఆర్జీ-3 జిఎం జి.రఘుపతి అన్నారు. గురువారం జిఎం కార్యాలయము మెయిన్ గేట్ వద్ద ఎస్ అండ్ పిసి,సెక్యూరిటీ గార్డ్‌ల కోసం నూతనంగా 3.21 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న చెక్ పోస్ట్ భవనముకు భూమి పూజచేశారు. అలాగే ఓసిపి-1 ఉపరితల గని రెమిడిషన్ ప్లాన్లో భాగంగా 16.38 లక్షల రూపాయల వ్యయంతో ఆర్జీ-3 అండ్ ఏపిఏ ఏరియాలో నిర్మించ తలపెట్టిన 50 ఇంకుడు గుంతలకు సంబంధించి కమ్యూనిటీ హాల్ నందు నిర్మించే ఇంకుడు గుంతలకు ఎస్ఓటు జిఎం జి.రఘుపతి ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా వర్షపు నీరు వృథా కాకుండా ఇలాంటి ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ డిజిఎం పద్మరాజు,పర్మావరణ ఇన్చార్జ్ బివి సత్యనారాయణ,సీనియర్ సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మీనారాయణ,డివైపిఎం లు కె.మారుతి,జి శ్రీహరి,సివిల్ డివై ఎస్ ఈ రామకృష్ణ,సివిల్ సూపర్వైజర్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

### జాకీ ఎందుకు దండగా... గ్యాస్ బండ ఉండగా...



తిమ్మాపూర్, ఆగస్టు 17 (మనం న్యూస్): జాకీ ఎందుకు దండగా... గ్యాస్ బండ ఉండగా... అన్నట్లుగా.. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల లోని ఓ గ్రామంలోని ప్రధాన రోడ్డుపైన ఆటో టైర్ పంక్చర్ కావడంతో అత్యవసర పరిస్థితిలో గ్యాస్ సిలిండర్‌ను వినియోగించారు. ఆటో టైర్ మార్చుకోవడానికి జాకీ లేకపోవడంతో ప్రత్యామ్నా యంగా అందుబాటులో ఉన్న కాలీ గ్యాస్ బండ ను జాకీకి బదులుగా ఆటో కింద పెట్టి టైర్ మార్చుకున్న వైనం. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి పేదలు, సామాన్యుల పాలిట గుదిబండ అయినా గ్యాస్ బండ ఈ విధంగా అయినా ఉపయోగపడు తుంది అని పలువురు గుసగుసలాడుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు నీటి శుద్ధి యంత్రం విరాళం

**- ఔదార్యం చాటిన బ్యాంకు సిబ్బంది**

**- ప్రధానోపాధ్యాయిని చొరవతో తీరిన తాగునీటి అవసరాలు**

కాల్వశ్రీరాంపూర్ ,ఆగస్టు 17 మనం న్యూస్ : కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీకాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బి) కాల్వశ్రీరాంపూర్ బ్రాంచ్ మేనేజర్ రాహుల్ తన సిబ్బందితో కలిసి రూ.16 వేల విలువైన నీటి శుద్ధి యంత్రాన్ని విరాళంగా అందజేసి,ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పిల్లల ఆరోగ్యం,తాగునీటి అవసరాల దృష్ట్యా,ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ఏర్పాట్లు పూర్తి చేశారు. పాఠశాలలో గ్రామపంచాయతీ కులాయి ఉన్నప్పటికీ,అది ఒక్కోసారి పనిచేయడం లేదు.పిల్లలు ఇంటి నుండి బాటిళ్లలో తెచ్చుకున్న నీరు సరిపోవడం లేదు. దీంతో పిల్లలు తాగునీటికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పిల్లల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేశారు.దాతల ద్వారా నీటి శుద్ధి యంత్రాన్ని సమకూర్చుకోవాలని నిర్ణయించారు.ఆయన వెంటనే కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ని కలిశారు. పాఠశాలలోని తాగునీటి సమస్య గురించి వివరించారు. దానికి పరిష్కార మార్గాలని తెలియజేశారు. పాఠశాల పిల్లల కోసం నీటి శుద్ధి యంత్రాన్ని ఇప్పించమని బ్యాంక్ మేనేజర్ రాహుల్ ను అడిగారు. పాఠశాల పిల్లలకు సహాయం చేయాలనే సంకల్పంతో బ్యాంకు మేనేజర్ రాహుల్ కుమార్ తమ సిబ్బందిని సమావేశపరిచి విషయం వివరించారు. మేనేజర్ రాహుల్ కుమార్ బ్యాంక్ సిబ్బంది సమాన భాగస్వామంతో రూ.16000 పోగు చేశారు. ఈ సోమ్ముతో పాఠశాల పిల్లలకు సరిపోయే నీటి శుద్ధి యంత్రాన్ని పాఠశాలకు బహుకరించి,తమ సహృదయతను చాటుకున్నారు. అందరికీ ఆదర్శంగా నిలిచారు. గురువారం ఎస్సీకాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నీటి శుద్ధి యంత్రాన్ని బ్యాంకు మేనేజర్



రాహుల్ కుమార్ తన సిబ్బందితో కలిసి రిబ్బన్ కట్ చేసి పారంభించారు. పాఠశాల పిల్లల తాగు నీటి అవసరాలను తీర్చిన ఎస్బిఐ మేనేజర్ రాహుల్ కుమార్ అతని సిబ్బందిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఎఫ్ఎల్ఎన్ కాల్వశ్రీరాంపూర్ మండల నోడల్ అధికారి యర్రా రమేష్,ఉపాధ్యాయినులు విజయలక్ష్మి,సమత,భారతి,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ చిలువేరు లావణ్య,వైస్ చైర్మన్ తూండ్ల రాజు,సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు,పిల్లల తల్లిదండ్రులు,గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ ,ఎస్. రమేష్,ప్రధానోపాధ్యాయులు వై.రమేష్;ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయినులు ఎడ్ల విజయలక్ష్మి,కర్ర సమత,చెన్నూరి భారతి,పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు ,పలువురు పాల్గొన్నారు.

## డైరెక్టర్ పా నా సమస్య పట్టించుకోండి జనరల్ మజ్దూరీ ఆవేదన




రామగిరి,ఆగస్టు 17 మనం న్యూస్ : సింగరేణి కంపెనీ ఆర్జీ-3 ఏరియాలో ఓసిపి-2లో ఎండి జానీ జనరల్ మద్దూరుగా విధులు నిర్వహిస్తున్నారు. గత 30 సంవత్సరాలుగా అధికారుల చుట్టూ జిఎం ఆఫీస్ చుట్టూ తిరిగినా కూడా పట్టించుకోవడం లేదని,పైవ వీలు చేసిన వల్లకే కింది క్వార్టర్ అని తెలిపారు. 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న తనకి క్రింది క్వార్టర్ ఇవ్వడం లేదని గతంలో తనకి రోడ్డు ప్రమాదము జరిగి రెండు సంవత్సరాలు కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందానని ఆ తరువాత తనికిపై క్వార్టర్ వద్దు అని కింది క్వార్టర్ కావాలని అని మెడికల్ ఫైలబ్స్ కూడా జిఎం ఆఫీసులో అధికారులకు చూపెట్టిన కనికరం లేదని,అధికారులు పైరవు లేనిది క్వార్టర్ ఇయ్యరని అంటున్నారని దయచేసిన నా సమస్య విని డైరెక్డర్ పా ఆర్జీ-3 జిఎంతో మాట్లాడి నాకు క్రింది క్వార్టర్ ఇప్పించంచగలరని జిఎం ఆఫీస్ ముందు నిరసన తెలిపారు.

## రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీలకే మా ముదిరాజుల మద్దతు తెలుపుతాం



సుల్తానాబాద్,ఆగస్టు 17 మనం న్యూస్ : జూలపల్లి మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ముదిరాజుల ఆత్మీయ సన్మాన సమ్మేళనాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. రాజకీయంగా పూర్తి ప్రాధాన్యత కల్పించిన పార్టీకే మద్దతు తెలుపుతామని మత్స్య పరిశ్రమిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక నరసయ్య అన్నారు. పెద్దపల్లి జిల్లా నూతనంగా మచ్చ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కొలిపాక నరసయ్యకు ఆత్మీయ సన్మాన సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముదిరాజ్ కులస్థులు,జూలపల్లి మండల కేంద్రం నుండి గోల్డెన్ ఫంక్షన్ వరకు వేలాది బైకులతో ర్యాలీ నిర్వహించి నరసయ్యకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అధ్యక్షుడు కొలిపాక నరసయ్య,కొలిపాక శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ 50 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ కులస్థులకు రాష్ట్రంలో రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీకే పూర్తిస్థాయి మద్దతు తెలుపుతామని అన్నారు. 60 వేల ఓట్లు కలిగిన పెద్దపల్లి నియోజకవర్గంలో ముదిరాజుల సత్తా చాటే రోజుల ఆసన్నమయ్యాయని ప్రతి ముదిరాజ్ సోదరుడు రాజకీయ నిర్మాణాత్మక శక్తిగా ఎదగాలని వార్డ్ మెంబర్ నుండి మొదలుకొని రాష్ట్ర రాజకీయ రాష్ట్ర రాజకీయాలను శాసించే శక్తిగా ముదిరాజ్ జాతి ఎదగాలని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కొలిపాక శ్రీనివాస్,కొలిపాక చిరంజీవి,జిల్లా డైరెక్టర్ కనుకుట్ల స్వామి,సర్పంచ్ ఇర్ల మల్లేశం,ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ,బొజ్జ శ్రీనివాస్,కొలిపాక సంపత్‌లతో పాటు వివిధ



గ్రామాల ప్రజాప్రతినిధులుతో పాటు ముదిరాజ్ కులస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన మున్సిపాలిటీల పరిధిలోని ఉపాధ్యాయులకు హెచ్ఆర్ఏ వర్తింపజేయాలి



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 17 (మనం న్యూస్): నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీల పరిధిలోని ఉపాధ్యాయులకు హెచ్ఆర్ఏ వర్తింపు చేయాలని కోరుతూ బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు తెలంగాణ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. తమ కోర్కెలను సీఎం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించాలని వారు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా శాఖ అధ్యక్షులు పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంప చంద్రశేఖర్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కనుమల్ల రవికుమార్, ఎండి మన్సూర్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు స్వర్గం రాధాకృష్ణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చిట్యాల ఈశ్వరయ్య, మానకొండూరు మండల శాఖ అధ్యక్షులు ముక్కిడి సహదేవ్, కరీంనగర్ రూరల్ మండల శాఖ అధ్యక్షులు పోగుల ఆంజనేయులు, మానకొండూరు ప్రధాన కార్యదర్శి అంబటి రవీందర్ , బాల్ కిషన్ పాల్గొన్నారు.

# హామీల అమలులో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

### కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలే సరైన గుణపాఠం చెప్పాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

జమ్మికుంట, ఆగస్టు 17 (మనం న్యూస్): రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను, ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, రెండు పర్యాయాలు ఎన్నికల సందర్భంగా ప్రకటించిన పథకాల ను నేటికీ సక్రమంగా అమలు చేయలేని దౌర్భాగ్య స్థితిలో కెసిఆర్ సర్కార్ ఉందని బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. అర్హులైన ప్రజలందరికీ బిఆర్ఎస్ ప్రకటించిన సంక్షేమ పథకాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి జమ్మికుంట పట్టణశాఖ ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, వివిధ రకాల పింఛన్లు, రేషన్ కార్డులు, దళిత బంధు , నిరుద్యోగ భృతి లాంటి హామీలను అమలు చేయడంలో కెసిఆర్ సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. అర్హులైన ప్రజలు ఎంతోమంది ఉన్నా నేటికీ ప్రభుత్వ పథకాలు అందడం లేదని , ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమన్నారు.మళ్లీ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అనేక మోసపూరితప్రకటనలు చేస్తున్నారనీ, బీసీబంధు, మైనారిటీ బంధు, గిరిజన బంధు , గృహలక్ష్మి లాంటివి ప్రకటించారు. కానీ ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వడం లేదని విమర్శించారు. కెసిఆర్ ఇవన్నీ ఎన్నికల కోసమే ప్రకటిస్తున్నారనీ, కెసిఆర్ మాటలకు చేతలకు పొంతనలేదనీ,



కెసిఆర్ మోసపు మాటలు ప్రజలు నమ్మడానికి సిద్దంగా లేరని, రాబోయే కాలంలో కెసిఆర్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ప్రజలు ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, మాడ గౌతమ్ రెడ్డి, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కళ్లెం సత్తిరెడ్డి ,పుప్పాల రఘు, కోరే రవీందర్, తిరుపతి రెడ్డి,పల్లపు రవి,పుల్లూరి ఈశ్వర్, బేమిరి కిషన్, కొండల్ రెడ్డి, ఠాగూర్ రాజేష్, కైలాస కొట్టి గణేష్, చైతన్య రెడ్డి, అప్పం మధు యాదవ్,ఇటికల సరూప, ఠాగూర్ రాకేష్, మోడం రాజు, శనిగరపు రవి,బూరుగుపల్లి రామ్ , రామస్వామి, విజయ్, ప్రవీణ్, అన్నపూర్ణ, లక్ష్మి, సరూప, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలి

### సిఐ ఇంద్రసేనారెడ్డి



తిమ్మాపూర్, ఆగస్టు 17 (మనం న్యూస్): మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, అవి నిత్యం పని చేసేలా చూడాలని తిమ్మాపూర్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై ప్రమోద్ రెడ్డి లు సూచించారు. గురువారం ఎల్ఎండి పోలీస్ స్టేషన్‌లో మండలంలోని హాస్టళ్ల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా సిఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ హాస్టల్లోఉండే విద్యార్థులు బయటకు వెళ్ళినప్పుడు తప్పకుండా తల్లిదండ్రుల అనుమతి ఉంటేనే పంపించాలని, రాత్రి వేళల్లో విద్యార్థులను బయటకు పంపించవద్దని సూచించారు. హాస్టల్ పిల్లల వద్దకు ఎవరైనా వస్తే తల్లిదండ్రుల అనుమతి ఉంటేనే మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు, పూర్తి వివరాలు హాస్టల్ యజమానుల వద్ద ఉండాల ని సూచించారు. ప్రధానంగా హాస్టల్లో పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. పోలీసులు త్వరలోనే హాస్టలను తనిఖీ చేయడం జరుగుతుందని, ఆ సమయంలోసీసీ కెమెరాలు లేకుంటే తగు చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, హాస్టళ్ల యజమానులు పాల్గొన్నారు.

## సంపద వనాన్ని పరిశీలించిన అధికారులు



మానకొండూర్, ఆగస్టు 17 (మనం న్యూస్): హరితహారం కార్యక్రమంలో భాగంగా మానకొండూర్ మండలం ఈదులగట్టెపల్లి గ్రామంలోని సంపద వనాన్ని రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజర్ నర్సింగరావు ఇతర అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్ఓ సంధ్య, ఉపాధి హామీ ఎపిడి డాక్టర్ కృష్ణ, ఎంపిడివో దివ్యదర్శిని, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ శ్రీధర్, ప్లాంటేషన్ మేనేజర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట

# బిజెపి ధర్నా



వేములవాడ టౌన్, ఆగస్ట్ 17 (మనం న్యూస్): ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం లిక్కర్ షాపుల నిర్వహణకు 20 రోజులు గడువు ఇచ్చి, గృహలక్ష్మి లక్ష్మీ పథకం అర్జీ దారులకు మాత్రం మూడు రోజుల గడువు ఇవ్వడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. ఇప్పటివరకు వేములవాడ పట్టణంలో ఒక్క డబుల్ బెడ్రూం నిర్మాణం చేయకుండా ధరఖాస్తుల స్వీకరణకే పరిమితమైందన్నారు. దళిత బంధు, బీసీ బంధు విషయంలో ప్రజలకు మాయమాటలు చెప్పడం తప్ప లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించింది లేదన్నారు. రాజన్న దేవాలయ అభివృద్ధికి ఏటా వందకోట్లు ఇస్తానని దేవుడినే మోసం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని విమర్శించారు. పథకాల లబ్దికి ధరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ గృహలక్ష్మి, డబుల్ బెడ్రూం , అర్హులైన దళితులకు దళిత బంధు, బీసీ బంధు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, బిజెపి రూరల్ అధ్యక్షులు జక్కుల తిరుపతి, గుడిసె రమేష్, పిన్నింటి హనుమండ్లు, ఎగుర్ల అనిల్, గుడిసె మనోజ్, లక్ష్మణ్,నామాల శేఖర్, రమేష్, బిళ్ల కృష్ణ, సగ్గు రాహుల్, ఏధుల అశోక్, అన్నం నర్సయ్య బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కౌషిక్ రెడ్డి



జమ్మికుంట, ఆగస్టు 17 (మనం న్యూస్): జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను గురువారం ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మండలంలోని అంకుశాపూర్, మడిపల్లి వావిలాల గోపాల్ పూర్‌లలో పర్యటించిన ఆయన మృతుల నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటానని తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. దీంతోపాటు ప్రభుత్వం నుంచి ఏవైనా పథకాలు వర్తిస్తే తప్పక వాటిని కూడా ఇప్పించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, ఎంపీపీ దొడ్డే మమత దుర్గాప్రసాద్,కే సి సి బి వైస్ చెర్మన్ పింగిలి రమేష్, గ్రామా సర్పంచులు. ఎంపీటీసీ లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజాపతినిధిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రిని తీర్చిదిద్దుతా

### ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ఆగస్టు 17 (మనం న్యూస్): ప్రవేటు ఆసుపత్రులకు దీటుగా జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిని తీర్చిదిద్దనున్నట్లు ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి హామీనిచ్చారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిని హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం తరలించేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతానని, శిథిలావస్థలో ఉన్న మార్చురీ భవనం స్థానంలో అధునాతనమైన భవనాన్ని నిర్మించేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో వసతులు, డాక్టర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, జడ్పిటిసి సభ్యులు శ్రీరామ్ శ్యామ్, పింగిలి రమేష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే కేటాయించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి



జమ్మికుంట, ఆగస్టు 17 (మనం న్యూస్)ః ఎన్నో సంవత్సరాలుగా అనేక ఆశలతో ఎదురుచూస్తున్న అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నేటికీ పంపిణీ చేయడంలో పూర్తిగా విఫలమైంద న్నారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లు శిథిలావస్థకు చేరుకుంటున్నాయని అవి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని అన్నారు. అసంపూర్తిగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లను వెంటనే నిర్మించి అర్హులైన పేద బడుగు బలహీన వర్గాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను మోసం చేస్తూనే ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పితే రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. కొత్తగా తెల్ల రేషన్ కార్డులు తెలంగాణ వచ్చిన తర్వాత ఇవ్వకపోవడం మూలంగా అనేక కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు దాటిన ప్రతి వ్యక్తికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణ పరిధిలో ఉన్న కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు దోపిడీకి నిలయాలుగా మారాయని ఇష్టం వచ్చినట్లు ఫీజులు తీసుకుంటూ రోగుల పాలిట శాపంగా మారాయని అన్నారు వైద్య అధికారులు వెంటనే స్పందించి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు పాత భాకి మొత్తం మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ధరణి సమస్యలు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పేరుకుపోయాయని వెంటనే దరఖాస్తులన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కొంతమంది అక్రమంగా రేషన్ బియ్యం దందాను కొనసాగిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలో కోతుల బెడద కుక్కల బెడద తీవ్రంగా ఉందని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్ జోన్ కమిటీ సభ్యులు కొప్పుల శంకర్ దండు గారి సతీష్ నాయకులు బైరం సమ్మయ్య, జిగిరి శ్రీకాంత్, సాగర్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిధిలో ఉన్న కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు

# దోపిడీకి నిలయాలుగా మారాయ



మానకొండూరు, ఆగస్టు 17 (మనం న్యూస్)ః ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొంటూ బిజెపి మండల శాఖ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో స్థానిక తహల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి మాట్లాడుతూ రెండు సార్లు జరిగిన ఎన్నికల సందర్భంగా అనేక హామీలను ఇచ్చిన సిఎం కెసిఆర్ వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇల్లు లేని వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకుండా గృహలక్ష్మి పేరుతో కొత్త నాటకానికి తెరలేపడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' ద్వారా ఇచ్చిన ఇళ్లను ఎందుకు కట్టివ్వడం లేదో తెలుపాలని అన్నారు. మానకొండూర్ మండలానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లుకూడా అందించలేని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేద ప్రజల సంక్షేమం పట్ల శ్రద్ధ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల శంకరచారి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం లక్ష్మణచారి, మండల ప్రధాన కార్యదర్శి సొన్నాకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్, శీలం కుమార్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అడప రవి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు అరెల్లి శ్రీహరి, నాయకులు: బొడ్డు సాయిలు, ఎదులాపురం అశ్విన్ తేజ, ఆసరి రమేష్ యాదవ్, చొప్పరి అశోక్, కొండ్ర వరప్రసాద్, బైరగోని అంజి, కోమల్ల తిరుపతి, కాల్వ సాయి, కిరణ్, సది పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరసన



వేములవాడ టౌన్, ఆగస్ట్ 17 (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు గురువారం స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట నోటికి నల్ల గుడ్డ కట్టుకుని నిరసన తెలిపారు. తమ సమస్యల సాధన కోసం హైదరాబాద్ లోని ఎస్పిడి కార్యాలయం వద్ద శాంతియుత ర్యాలీని పోలీసులు అడ్డుకోవడాన్ని ఖండిస్తూ భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎంఐఎస్ నవీన్, సల్మాన్ సిఆర్పిలు ఎల్లేష్, నగేష్, చైతన్య, సిసిఓ ధనుంజయ్, మెసెంజర్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ముదిరాజ్ మహాసభ నాయకులు

చిగురుమామిడి, ఆగస్టు 17 (మనం న్యూస్)ః చిగురుమామిడి మండల ముదిరాజు మహాసభ నాయకులు శాసన సభ్యులు వొడితెల సతీశ్ కుమార్ ను హనుమకొండలోని ఆయన నివాసం లో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కేంద్రంలో ముదిరాజు సంఘ భవనము, కల్యాణ మంటపము కొరకు స్థలాన్ని కేటాయిస్తూ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే సతీశ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ ఇప్పటికే స్థల కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్‌ను కోరామని త్వరలోనే స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి, చిగురుమామిడి జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్‌తో కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహాసభ అధ్యక్షులు పెసరు రాజేశం, జిల్లా కార్యదర్శి తోట సతీష్, సర్పంచ్ సన్నీళ్ళ వెంకన్న, సహకార సంఘ అధ్యక్షులు చెరుకు సంజీవ్, జక్కుల బాబు, మాజీ అధ్యక్షులు కూన మహేందర్, కాశబోయిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించిన మనోహర్‌రెడ్డి



వేములవాడ టౌన్, ఆగస్ట్ 17 (మనం న్యూస్): వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన అన్నాడి రాజిరెడ్డి, సీపెల్లి సుశీల కుటుంబాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్నాడి జనార్ధన్ రెడ్డి, సతీష్ రెడ్డి, నల్ల తిరుపతి రెడ్డి, గుడిసె తిరుపతి తదితరులున్నారు.